www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
ఆదివారం 05 ఫిబ్రవరి 2023

మాజీ ఎంపీ వివేక్‌కు సన్మానం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు జి వివేక్‌ను శనివారం మాలమహానాడు జిల్లా, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బీజేపీ నాయకులు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనేందుకు కాగజ్‌నగర్‌కు వచ్చిన జి వివేక్‌ను మాలమహానాడు నాయకులు ప్రస్తుతం నిర్మిస్తున్న మాలమహానాడు భవనం వద్దకు ఆహ్వానించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ అధ్యక్షులు పంబాల సతీష్, గౌరవ సలహాదారులు ముల్కల సుభాష్, బి నర్సయ్య, పి వెంకట్, గోపి, రాజనర్సయ్య, పట్టణ అధ్యక్షులు జూపాక మదన్, కార్యదర్శి వి కృష్ణ పాల్గొన్నారు.



విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపించాలి

సారంగాపూర్ : జామ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని మహిత మృతిపై సమగ్ర విచారణ జరిపి, కుటుంబానికి రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. శనివారం జామ్ గురుకుల పాఠశాలను ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి ఆర్.రామలక్ష్మణ్, పిడబ్ల్యూ జిల్లా కార్యదర్శి, మహమూద్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పోతన్న, రాములు, పోశెట్టి, మల్లేష్, రాందాస్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ హాస్టల్‌లో 620 మంది విద్యార్థులకు సరిపడా స్నానాల గదులు, మరుగుదొడ్లు లేవన్నారు. విద్యార్థులు బట్టలు ఉతుక్కోవడానికి స్పెషల్‌గా షెడ్డు ఏర్పాటు చేయాలని, శీతాకాలంలో స్నానాలకు వేడినీళ్ల ఇవ్వాలని తెలిపారు. శీతాకాలంలో పిల్లలు అనారోగ్యానికి గురికాకుండా ప్రత్యేక వైద్యం శిబిరాలు ఏర్పాటు చేసి చికిత్సలు అందించాలని తెలిపారు. విద్యార్థుల రక్షణకు ప్రహరీగోడ, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, హాస్టల్‌లో పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

విద్యుత్ కోతలు..రైతుల వెతలు..!

- సమయానికి నీరందక ఎండిపోతున్న పంటలు
- 24గంటల కరెంటు సరఫరాకు అంతరాయం
- త్రీఫేజ్ ఎప్పుడొస్తుందో తెలియక అయోమయం
- రబీ సాగుపై ఆందోళన వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

అప్రకటిత విద్యుత్ కోతలు అన్నదాతలను నట్టేట్టముంచుతున్నాయి. సమయానికి పంటలకు నీరందక ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతోంది. త్రీఫేజ్ సరఫరా ఎప్పుడొస్తుందో తెలియక అన్నదాతలు అయోమయానికి గురవుతున్నారు. ఖరీఫ్ చేసిన నష్టంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న అన్నదాతలకు రబీ సాగు కూడా కలిసివచ్చేలా కనిపించడం లేదు. ఓ సారి ప్రకృతి చేసిన నష్టం..తాజాగా ప్రభుత్వ తప్పిదం కారణంగా అన్నదాతలు నాణ్యమైన కరెంటు సరఫరాకు నోచుకోవడం లేదు. ప్రస్తుతం రబీలో వేసిన శనగ పంట ఎండిపోయే పరిస్థితి నెలకొనడంతో పాటు త్రీఫేజ్ కరెంటు కోసం రైతులు రాత్రిళ్లు పొలాల వెంట పరుగులు తీయాల్సి వస్తోంది. దీంతో ఆగ్రహించిన అన్నదాతలు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రోడ్డెక్కుతున్నారు. ప్రభుత్వ తీరును దుయ్యబడుతున్నారు. ప్రభుత్వం చెబుతున్న 24గంటల సరఫరా ఎటుపోయిందంటూ మండిపడుతున్నారు. కరెంటు ఎప్పుడొస్తుందనే సమాచారం అధికారులకు కూడా అంతుబట్టడం లేదు.

జైనథ్ మండలంలోని ఓ శనగ పంట పరిస్థితి ఇది. సాత్నాల ప్రాజెక్టు నుంచి కెనాల్ ద్వారా పుష్కలంగా నీరు విడుదల చేస్తున్నా.. కరెంటు లేని కారణంగా సమయానికి పంటలకు అందడం లేదు. నీరు విడుదల చేసిన సమయంలో కరెంటు ఉండకపోవడం.. విద్యుత్ వచ్చిన సమయంలో నీళ్లు రాకపోవడంతో రైతులు తిప్పలు పడుతున్నారు. పగలు, రాత్రి పొలాల్లోనే గడపాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

నిత్య జీవితంలో కరెంటు ఓ భాగంగా మారింది. గృహాలకే కాకుండా వ్యవసాయానికి అత్యంత ప్రాముఖ్యమైనదిగా ఉంది. కరెంటును నమ్ముకొని అనేక మంది రైతులు లాభసాటి పంటలు పండిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి 24గంటల త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేస్తుండటంతో అనేక మంది రైతులు ప్రయోజనం పొందుతున్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24గంటలు కరెంటు సరఫరా చేస్తున్నామని ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు చెబుతున్నారు. అనేక మంది పొలాల్లో బోర్లు వేసుకొని మూడు పంటలు పండిస్తున్నారు. ఇది వరకు ఈ పద్ధతి అమలైనప్పటికీ.. గత నెల రోజులుగా అవాంతరాలు ఎదురవుతున్నాయి. కరెంటు ఎప్పుడొస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియక అన్నదాతలు సతమతమవుతున్నారు. ప్రస్తుతం రబీ సీజన్ కావడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా వరి, శనగ, మొక్కజొన్న, జొన్న, తదితర సీజనల్ పంటలు సాగుచేస్తున్నారు. కానీ సరైన సమయంలో కరెంటు లేకపోవడంతో పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో వరి ఎక్కువగా సాగు చేస్తుంటారు. ఈ పంటకు నిరంతరం నీళ్లందించాల్సి ఉంటుంది. కానీ తాజా విద్యుత్ కోతల కారణంగా పంటకు నీరందించడం సాధ్యకావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పగలు, రాత్రి పొలాల్లోనే..!

ఆదిలాబాద్ జిల్లాలోనే 32వేల వ్యవసాయ కనెక్షన్లు ఉన్నాయి. మిగతా కుమురంభీం-ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ జిల్లాలోనూ ఇదే స్థాయిలో కనెక్షన్లు ఉన్నాయి. ఇది వరకు 24గంటల విద్యుత్ సరఫరా ఉండటంతో రైతులు పంట పొలాలకు నీళ్లందించేందుకు మోటార్ స్టార్ట్ చేసి ఇంటికి వచ్చేవారు. పంట తడిగా మారగానే వెళ్లి నిలిపివేసేవారు. కానీ కొన్ని రోజులుగా పరిస్థితి తారుమారైంది. కరెంటు వచ్చే సమయం తెలియకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారు. ప్రస్తుతం రాత్రి 12గంటల నుంచి ఉదయం 5గంటల వరకు, మళ్లీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సరఫరా ఉంటుందని రైతులు చెబుతున్నారు. కానీ ఇందులోనూ పలుమార్లు కరెంటుకు అంతరాయం కలగడంతో అవస్థలు పడుతున్నారు. మోటార్ స్టార్ట్ చేసి ఇంటికి వచ్చిన తర్వాత కరెంట్‌కు అంతరాయం అవుతుండటంతో రైతులు మళ్లీ చేనులోకి వచ్చి స్టార్ట్ చేయాల్సి వస్తోంది. ఇలా ఒక్క రోజుల్లో పలుమార్లు జరుగుతుండటంతో రైతులు ఇంటికి..పొలానికి వెళ్లాల్సి వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇలా రోజులో పలుమార్లు అంతరాయం కలగడం మూలంగా పంటలకు సక్రమంగా నీరందించలేని పరిస్థితి ఉంది. ముఖ్యంగా కరెంటు ఎప్పుడు పోతుందో..ఎప్పుడు వస్తుందో కూడా సంబంధిత అధికారులకు తెలియని పరిస్థితి ఉంది. కేవలం ఆపరేటర్‌కు మాత్రమే అప్పటికప్పుడు మెసేజ్ వస్తుందని తెలుస్తోంది. విద్యుత్ ఉత్పత్తి మందగించడం..చత్తీష్‌గడ్ నుంచి కరెంటు సరఫరా నిలిచిపోవడంతోనే ఈ సమస్య వచ్చినట్లు తెలుస్తోంది. ఈ విషయమై సంబంధిత విద్యుత్‌శాఖ అధికారులను సంప్రదిస్తే.. విద్యుత్ ఉత్పత్తి మందగించడం.. చత్తీష్‌గడ్ నుంచి సరఫరా లేకపోవడంతోనే ఈ సమస్య వచ్చినట్లు తెలిసిందని వ్యాఖ్యానించారు.

కరెంటు అంతరాయంతో ఇబ్బందులు : కున్మల రాములు, రైతు, జైనథ్

ఏడు ఎకరాల్లో శనగ పంట వేశాను. పూత దశకు వచ్చిన సమయంలో కరెంటు సక్రమంగా ఉండకపోవడంతో సక్రమంగా నీరందించలేని పరిస్థితి ఉంది. ఎప్పుడు వస్తుందో..ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండటంతో పొలాల్లోనే ఉండాల్సి వస్తోంది. చాలా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తే బాగుంటుంది.



మార్కండేయ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

మండలంలోని యాపల్‌గూడ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశివభక్త మార్కండేయ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో శనివారం ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు పెద్ద ఎత్తున డప్పు చప్పులతో ఘనంగా స్వాగతం పలికి, శాలువతో సత్కరించారు. అంతకుముందు యాపల్‌గూడలో రూ.30లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లు, మురుగు కాల్వలను ప్రారంభించారు. అనంతరం తంతోలి గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేశారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామన్న మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజలు అడిగినచోట ఆలయాల నిర్మాణానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటిదాకా 2500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించామని తెలిపారు. సొంత స్థలాలలో పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు నిర్మించి ఇస్తామన్నారు. రైతులకు రుణమాఫీ 50 శాతం అయిందని, మిగతా పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంద్రత్ రమేష్, మార్కెట్ చైర్మన్ కుమ్ర విజయలక్ష్మిరాజు, వైస్ చైర్మన్ బొమ్మకంటి రమేష్, ఆత్మ చైర్మన్ జిట్ట రమేష్, మాజీ ఎంపీపీ సెవ్వ లక్ష్మి జగదీష్, డైరెక్టర్ మల్లేష్, గ్రామ సర్పంచులు మడావి లక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు మెట్టు ప్రహ్లాద్, రమణ, గంగయ్య, మార్కండేయ భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలి

నవతెలంగాణ - కౌటాల

ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దాలని నోడల్ అధికారి జి హన్మంతు అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాన్ని గుర్తించి విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని సదాశివపేట్, నదిమాబాద్, నాగపెల్లి ప్రాథమిక పాఠశాలల్లో ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. నేరుగా విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, బోర్డుపై రాయించి చదివించారు. చదువులో వెనుకబడి ఉన్న విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలన్నారు. ఆయన వెంట సీఆర్‌పీ దేవన్న ఉన్నారు.

7న వేలాలలో బహిరంగ వేలం పాట

నవతెలంగాణ-జైపూర్

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 18 నుండి మూడు రోజుల పాటు నిర్వహించే వేలాల మల్లన్న జాతరకు సంబంధించి ఈ నెల 7న గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో బహిరంగ వేలం పాటు నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తెలిపారు. వేలాల మల్లన్న దర్శనార్థం తరలివచ్చే వేలాది భక్తులకు గ్రామ పంచాయతీ తరపున కల్పించే సౌకర్యాల నిమిత్తం జాతరలో కొబ్బరి కాయల విక్రయం, వాహనాల పార్కింగ్, బోల్‌పేలాలు అమ్ముకునేందుకు వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు ముందుగా ధరావత్తు సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని, బోల్‌పేలాల ధరావత్తు రూ.5వేలు, పార్కింగ్, కొబ్బరికాయల ధరావత్తు రూ.10వేల చొప్పున వేలం పాటకు ముందు చెల్లించిన వారు మాత్రమే బహిరంగ వేలం పాటకు అర్హులని తెలిపారు. వేలం పాటలో హక్కులు పొందిన హెచ్చుపాటదారు వేలం పాట ముగిసిన వెంటనే డిపాజిట్ సొమ్ము పోను వేలం పాట సొమ్ములో అప్పటికప్పుడే సగం సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని, మిగతా సొమ్ము 24 గంటల లోపు చెల్లించాలన్న నిబంధనలు పాటించాలని సూచించారు. సకాలంలో సొమ్ము చెల్లించని వారు ముందుగా చెల్లించిన సొమ్మును గ్రామ పంచాయతీ జప్తు చేస్తూ రెండవ వేలం పాటదారుడిని అర్హుడిగా గుర్తించనున్నట్లు తెలిపారు.

జెడ్పీటీసీపై ఆరోపణలు అర్థరహితం

నవతెలంగాణ-లక్షెట్టిపేట

జెడ్పీటీసీపై క్రమ శిక్షణ చర్యలకు కొందరు గిట్టని నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని తిమ్మాపూర్ ఉప సర్పంచ్ ముత్తె రాజకుమార్ అన్నారు. శనివారం ఐబి ఆవరణలో ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. జెడ్పీటీసీ ముత్తె సత్తయ్య జిల్లా నాయకుడుగా ఉన్నప్పుడు వివిధ మండలాల నుండి కాంగ్రెస్ నాయకులు వచ్చి తమ సమస్యలను జిల్లా పరిషత్ మీటింగ్‌లో మాట్లాడే అంశాలపై జెడ్పిటిసిని కలిస్తే తప్పా అని, కాంగ్రెస్ నాయకులు కొత్తగా ఎన్నికైన పీసీసీ అధ్యక్షులను కలిస్తే వారిని పార్టీ నుండి తొలగిస్తారా? అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. జెడ్పీటీసీ హోదాలో కొత్తగా ఎన్నికైన పీసీసీ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిసినప్పుడు ప్రేమ్‌సాగర్‌రావు జడ్పిటిసిని పక్కన పెట్టినప్పుడు కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రెస్‌మీట్ పెట్టలేదని మండిపడ్డారు. సమస్యలు తెలియజేయడానికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను జడ్పిటిసి కలవడం తప్పా?అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జడ్పీటీసీపై చర్యలకు పూనుకుంటే తాము కూడా పీసీసీ పెద్దల దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామన్నారు. ఏమైనా అభియోగాలు ఉంటే ప్రేమ్‌సాగర్‌రావు పీసీసీ పెద్దలకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆయన వెంట 11వ వార్డ్ అధ్యక్షులు సూరం చంద్రమౌళి, పిఎసిఎస్ డైరెక్టర్ తిమ్మాపూర్ ముక్కెర పద్మ మల్లేష్, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ తిమ్మాపూర్ ముత్తె మధు, తిమ్మాపూర్ 6వ వార్డు సభ్యులు ముక్కెర నిర్మల సుధాకర్, టౌన్ మైనార్టీ నాయకులు ముజ్జు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కారుకూరి సత్యం, యువ నాయకులు ముక్కెర శేఖర్, తీర్రి సురేందర్‌గౌడ్ ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంపు

నవతెలంగాణ - రెబ్బెన

ఏఐటీయూసీ చేసిన దశలవారీ, సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే ప్రభుత్వం జీవో నెం.8 విడుదల చేసిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగె ఉపేందర్ అన్నారు. 2022, మార్చి 15 అసెంబ్లీ సమావేశాల్లో మధ్యాహ్నభోజన కార్మికుల వేతనం రూ.వెయ్యి నుండి అదనంగా మరో రూ.2వేలు పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. ప్రకటించిన వేతనానికి సంబంధించి జీవో విడుదల చేయకపోవడంతో తెలంగాణ మధ్యాహ్నభోజన కార్మిక సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేశామన్నారు. మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశామన్నారు. కమిషనర్ కార్యాలయం ముట్టడి లాంటి అనేక పోరాటాలు చేశామన్నారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిందన్నారు. ఎరియర్స్ కూడా చెల్లించాలని, భవిష్యత్తులో కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటాలు చేస్తుందన్నారు.

మున్నూరు కాపు మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - చింతలమానేపల్లి

మండల మున్నూరు కాపు సంఘాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా రాజయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల భద్రత తమ బాధ్యత



నవతెలంగాణ - కాసిపేట

ప్రజల భద్రతే తమ బాధ్యత అని దేవాపూర్ ఎస్ఐ విజేందర్ పేర్కొన్నారు. శనివారం మావోయిస్టు ప్రభావిత గ్రామాలైన మద్దిమాడ, రాంపూర్, ఘడ్‌పూర్‌లో పోలీసులు మీ కోసం కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద కుటుంబాలకు చెందిన 120 మంది వృద్ధులకు, మహిళలకు దుప్పట్లు ఎస్ఐ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామ పరిస్థితులు, మావోయిస్టుల కదలికలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్‌ను సద్వినియోగం చేసుకొని పిల్లలు తప్పనిసరిగా చదివించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిమాడ సర్పంచ్ ఆడే జంగు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడలపై విద్యార్థుల్లో ఆసక్తి రేకెత్తించాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లాలో విద్యార్థులకు క్రీడలపై ఆసక్తిని రేకెత్తించే విధంగా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పేయి, జిల్లా విద్యాధికారి అశోక్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మ అన్నారు ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయుల అసోసియేషన్ క్యాలెండర్‌ను వేరువేరుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఆటలలో చురుకుగా ఉంటూ, ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. విద్యలో రాణించాలని, క్రీడా స్ఫూర్తిని జీవితంలో అలవర్చుకోవాలని, గ్రామీణ ప్రాంతాలలో క్రీడలను ప్రోత్సహిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలోనూ ప్రతిరోజు కనీసం ఒక పిరియడ్‌ను ఆటలకు కేటాయించి విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెటా జిల్లా అధ్యక్షులు నరేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ పి సాంబశివరావు, జిల్లా క్రీడల అధికారి మధుసూదన్, సంఘ నాయకులు మీనారెడ్డి, రాకేష్, లక్ష్మి పాల్గొన్నారు.

మహిళలకు అండగా సఖీ సెంటర్



నవతెలంగాణ ఆసిఫాబాద్

సఖీ సెంటర్ సేవలు మహిళలకు అన్నివేళలా అందుబాటులో ఉంటాయని నిర్వాహకురాలు సౌజన్య తెలిపారు. మండలంలోని కౌటగూడ గ్రామంలో మహిళలకు సఖి కేంద్రంలో అందించే సేవలకు సంబంధించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనిచేసే చోట వేధింపులు, లైంగిక హింస, అక్రమ రవాణా, బాల్య వివాహం లాంటి అంశాలు కనిపిస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. బాధిత మహిళలకి సఖి కేంద్రంలో అందించే 5 రకాల సేవలను వివరించారు. మహిళ హెల్ప్ లైన్ 181, 8500785181ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీనారాయణ, పంచాయత్ సెక్రటరీ తేజ, సఖి సిబ్బంది మమత, కార్తిక్, శ్రీకాంత్, మహిళలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు స్థానికత ఆధారంగా చేపట్టాలి



నవతెలంగాణ-ఉట్నూర్

ఏజెన్సీ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధ్యాయ బదిలీలు, నియామకాలు పదోన్నతులను స్థానికత ఆధారంగా స్థానిక అభ్యర్థులతో చేపట్టాలని గిరిజన ఉపాధ్యాయ సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివాసీ గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్‌తో గిరిజన ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం ఐటీడీఏ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున ఏజెన్సీలో సుప్రీంకోర్టు తీర్పుకు లోబడి ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించాలన్నారు. జీవో నెంబర్ 3తో ఉద్యోగం పొందిన ఏజెన్సీ ఉద్యోగ ఉపాధ్యాయులకు 100శాతం పదోన్నతులు కల్పించాలన్నారు. ఏజెన్సీ మైదాన ప్రాంత ఉపాధ్యాయులకు వేరువేరుగా బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని పేర్కొన్నారు. మైదాన ప్రాంత ఎస్టీలకు నూతన రోస్టర్ ప్రకారం 10శాతం రిజర్వేషన్ కల్పించాలని, ఏజెన్సీలో పనిచేస్తున్న గిరిజనేతర ఉద్యోగ, ఉపాధ్యాయులను మైదాన ప్రాంతాలకు బదిలీ చేయాలని, ఏజెన్సీలో పెసా, 1/70 చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయుల సంఘాల జేఏసీ రాష్ట్ర నాయకులు జాదవ్ కపిల్ కుమార్, చంద్రకాంత్, తిరుపతి, గణేష్, గంగారాం పాల్గొన్నారు.

నిండు గర్భిణీ మృతి

నవతెలంగాణ - బెజ్జూర్



మండలంలోని సులుగుపెల్లి గ్రామానికి చెందిన నిండు గర్భిణీ నైతం సువర్ణ(35) శుక్రవారం రాత్రి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. 10 నెలలు నిండిన ఆమెను డెలివరీ కోసం బెజ్జూర్ ప్రాథమిక వైద్యశాలకు మధ్యాహ్న సమయానికి తీసుకొచ్చారు. సుమారు 6గంటల పాటు అక్కడే ఉంచిన సిబ్బంది ఆ తర్వాత కాగజ్‌నగర్‌కు రెఫర్ చేశారు. రాత్రి కాగజ్‌నగర్ ప్రయివేటు ఆస్పత్రికి వెళ్లగా ఆమెను పరిశీలించిన వైద్యులు ఆపరేషన్ చేయగా కడుపులోనే శిశువు మృతి చెందింది. దీంతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన సువర్ణను మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. 10 నెలలు గడుస్తున్నప్పటికీ డెలివరీ చేయకపోవడంతో వైద్యసిబ్బంది నిర్లక్ష్యంగానే తల్లీబిడ్డ ప్రాణాలు కోల్పోయారని కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాల్సిన వైద్య సిబ్బంది జనవరి 15 తర్వాతనే తేదీ ఇచ్చినప్పటికీ వైద్యశాలకు తరలించడంలో నిర్లక్ష్యం వహించడంతో రెండు ప్రాణాలు గాల్లో కలిశాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు కోరుతున్నారు. మృతురాలికి భర్త నవీన్ ఉన్నారు.

ప్రారంభమైన భీమన్న ఉత్సవాలు

ఇచ్చోడ : మండలంలోని సిరిచెల్మ గ్రామంలో నాయకపోడు కులదైవం గుండపయ్య భీమన్న ఉత్సవాలు శనివారం కులపెద్దల ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. వారం రోజుల పాటు భక్తిశ్రద్ధలతో ఘనంగా పండగను నిర్వహిస్తారు. మొదటి మూడు రోజుల పాటు భక్తులు గంగ స్నానానికి వెళ్తొస్తారు. అనంతరం సోమవారం రాత్రి పెద్ద ఎత్తున జాతర జరుగుతుంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచే కాకుండా పొరుగు జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలివస్తారు.

కేజీబీవీలో విద్యార్థులకు అవగాహనా సదస్సు

దిలావర్‌పూర్ : నర్సాపూర్(జి) మండలం కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భాగమైన చైల్డ్ హెల్ప్ లైన్ 1098 గురించి చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది అవగాహనా కల్పించారు. చైల్డ్ హెల్ప్ లైన్ ప్రాముఖ్యత, బాలల హక్కుల గురించి విద్యార్థులకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సునీత, ఉపాధ్యాయ సిబ్బంది, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, సగ్గం గంగాభూషణ్, జి.సుప్రియ, జి.పద్మావతి, ఆకుల రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి పాటుపడదాం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు పాటు పడాలని రిమ్స్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాహుల్ సూచించారు. శనివారం ప్రపంచ కాన్సర్ నివారణ దినం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ ఆదిలాబాద్ కింగ్స్ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్‌లో అవగాహనా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కాన్సర్ వ్యాధి రావడానికి గల కారణాలు, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కూరగాయల విక్రేతలకు అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వైద్యులు రాహుల్ మాట్లాడుతూ. క్యాన్సర్ ఎంతో జటిలమైన వ్యాధి అని, దీన్ని నివారించడం ఎంతో ఆవశ్యమని అన్నారు. కాన్సర్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించామని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రకాష్, కోశాధికారి కరీంఅలీ, బండారి దేవన్న, మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఇచ్చోడ

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని సిరిచెల్మా గ్రామ శివారంలో చోటు చేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సిరిచేల్మా గ్రామానికి చెందిన రేకుల నారాయణ (49) శుక్రవారం సాయంత్రం నుంచి కనిపించకుండా పోయాడు. శనివారం ఉదయం సిరిచేల్మా గ్రామ శివారులో గల ఎల్లమ్మ గూడా చెరువు గట్టు వద్ద అనుమాన స్పందనంగా మృతి చెందిన వ్యక్తిని స్థానికులు చూసి కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఏ ఎస్సై లింబాద్రి తెలిపారు.

పెరిగిన వేతన జీఓను విడుదల చేయడం హర్షణీయం

నవతెలంగాణ-నిర్మల్

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాన్ని పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీఓను విడుదల చేయడం హర్షణీయమని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బొమ్మెన సురేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీఐటీయూ, కార్మికుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం కార్మికులకు జీతాలు పెంచడం జరిగిందని తెలిపారు. అలాగే మార్కెట్ ధరలకు అనుగునంగా మధ్యాహ్న భోజన సంబంధిత సరుకులకు బిల్లులు పెంచి ఇవ్వాలని, కోడిగుడ్లను, గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరారు.

మీసేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఇచ్చోడ

మీ సేవ కేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఇ జిల్లా మేనేజర్ బండి రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మీసేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సేవలు అందించాలిని సూచించారు. అధిక రుసుము తీసుకోవద్దని తెలిపారు. కంప్యూటర్ ఆపరేటర్లకు సూచనలు చేశారు. ఆయన వెంట జిల్లా కోఆర్డినేటర్ రఘువీర్ సింగ్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-దిలావర్‌పూర్

నర్సాపూర్ మండలం కేంద్రంలోని అడేపు పెద్ద గంగాధర్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. శనివారం ఆయన కుటుంబసభ్యులును బీజేపీ నాయకులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి పరమార్శిచి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంచి వ్యక్తిత్వం గల వ్యక్తి మనతో లేకపోవడం బాధాకరం అన్నారు. ఆయన వెంట అసెంబ్లీ నాయకులు నాయుడి మురళి, జిల్లా కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, శ్రవణ్ రెడ్డి కొరిపెల్లి, నరేందర్, అనుముల్ల శ్రవణ్, శైలేశ్వర్, రవి, నారాయణ, ప్రసాద్ పటేల్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన సనాతన హిందూ ఉత్సవ సమితి నాయకులు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ కలెక్టర్‌గా ఇటీవల బాద్యతలు చేపట్టిన రాహుల్ రాజ్‌ను శనివారం సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు కలిశారు. ఆ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి నేతృత్వంలో కలెక్టర్‌ను కలిసి వినాయకుని చిత్రపటాన్ని అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తమ సమితి ఆధ్వర్యంలో చేపడుతున్న హిందూ ధార్మిక కార్యక్రమాలు, పండగల సందర్భంగా చేపట్టే కార్యక్రమాలను తదితర వాటి గురించి కలెక్టర్‌కు వివరించారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో సమితి గౌరవ అధ్యక్షులు ఈర్ల సత్యనారాయణ, ప్రఫుల్ వరే, ప్రధాన కార్యదర్శి గెడం మాధవ్, కోశాధికారి పడకంటి సూర్యకాంత్, సభ్యులు బండారి దేవన్న, బరాడి లక్ష్మి కాంత్, లోలపు శ్రీనివాస్, మాదాస్తు సంతోష్, గౌరువార్ సతీష్, ఎన్నవార్ రాజు, సుభాష్ పాల్గొన్నారు.

ఇటుక బట్టీలు తనిఖీ

నవతెలంగాణ-ముధోల్

మండలంలోని సరస్వతినగర్, తరోడ, పిప్రి, చించాల, వెంకటాపూరం, శివారులో ఉన్న ఇటుక బట్టీలను శనివారం బాసర జోన్ అటవీ శాఖ ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి రమేష్ రావు తన సిబ్బంది తో కలిసి తనిఖీ చేశారు. ఇటికబట్టీలో ఇటుకలు కాల్చుడానికి అనుమతులేకుండ వాడుతున్న కట్టెలను గుర్తించారు. అనుమతి లేకుండా చెట్లు కొట్టి కట్టెలు వాడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇటుక బట్టిలో వాడుతున్న కట్టెల వాడకం గురించి అటవీ శాఖ అధికారులకు నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా ఏరియా ఆస్పత్రి, మాతా శిశుసంరక్షణ ఆస్పత్రులను శనివారం కలెక్టర్ వరుణ్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ప్రతి వార్డును సందర్శించి ఆస్పత్రిలో అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో పాటిస్తున్న పారిశుధ్యం, అందుతున్న పౌష్టికాహార వివరాలు, అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సానిటేషన్‌పై సంతృప్తి వ్యక్తం చేశారు. ఐసీయూ లో ఉన్న శిశువుల ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కలెక్టర్ వెంట సూపరింటెండెంట్ డాక్టర్ దేవేందర్‌రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ వేణుగోపాల్ కృష్ణ, రజిని ఉన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నిర్మల్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు బీ.సుజాత తెలంగాణ అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షు రాలు ఏ.రాజమణి డిమాండ్ చేశారు. శనివారం తమ కార్యాలయంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. అంగన్‌వాడీలు అనేక సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నారని, కాని ఇప్పటికి పెన్షన్, ఈఎస్ఐ సౌకర్యం లేదన్నారు. ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయడం లేదన్నారు. మెనూ ప్రకారం భోజనం చేయాలనీ కాని వాటికి సరిపడా బడ్జెట్ ఇవ్వడం లేదన్నారు. 2017 నుంచి టీఏ, డీఏలు ఇవ్వడం లేదని, వెంటనే ఇవ్వాలన్నారు. ఇంటీ అద్దెలు పెంచాలని, అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలపై ఈ నెల 14న చలో హైదరాబాద్ కార్యక్రమానికి అధిక సంఖ్యలో అంగన్‌వాడీలు హాజరై జయప్రదం చెయాలని కోరారు. అలాగే మార్చి 1, 2, 3 తేదీలలో సమ్మెను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు శైలజ, సభ్యులు కళ, భూలక్ష్మి, రత్నమాల, భాగ్య పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన రిమ్స్ నర్సుల సమ్మె



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

రిమ్స్‌లో పనిచేస్తున్న 300 ఓసిఎస్ స్టాఫ్ నర్స్‌ల సమ్మె శనివారం ఎనిమిదవ రోజుకు చేరింది. 8 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని కంటిన్యూయేషన్ లెటర్లను ఇవ్వాలని ఉద్యోగ భద్రత ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్‌తో రిమ్స్ ఎదుట తెలంగాణ యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగుతోంది. జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యని విన్నవించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో 300 ఓసిఎస్ స్టాఫ్ నర్సులు 42 మంది ప్రభుత్వ కాంట్రాక్టులో గత నాలుగు సంవత్సరాలుగా పనిచేస్తున్నారని, కరోనా కష్టకాలంలోనూ ఫ్రంట్ లైన్ వారియర్లుగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించారన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం వీరితో వెట్టి చాకిరీ చేయిస్తుంది తప్ప సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధిని చూపటం లేదన్నారు. 11వ పీఆర్సీ విషయంలోనూ సమాన పనికి సమాన వేతనం చెల్లించకుండా తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఇతర ప్రాంతాల జిల్లాల నుండి వచ్చి ఇక్కడ సేవలందిస్తున్నారని 8 నెలలుగా వేతనాలు చెల్లించకుండా వీరి కుటుంబాలను ఎట్లా పోషించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బుపెల్లి శ్రీదర్, స్టాఫ్ నర్సులు రాజ్యలక్ష్మి, కమల, చంద్రకళ, కృష్ణ కుమారి, వనజ, జయ పాల్గొన్నారు.

భాషా పండితులు, పీఈటీలకు పదోన్నతులు కల్పించాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

భాష పండితులకు, పీఈటీలకు వెంటనే పదోన్నతులు కల్పించాలని కోరుతూ పండిత పీఈటీ ఉపాధ్యాయులు శనివారం స్థానిక బస్టాండ్ ఎదుట గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్‌యూపీపీ) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలక పోచ్చన్న మాట్లాడుతూ సీఎం కేసీఆర్ 2017 తెలుగు మహాసభల్లో పండిత, పీఈటీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చేపట్టిన పదోన్నతుల ప్రక్రియలోనే పండిత, పీఈటీలకు వెంటనే పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో అసెంబ్లీని సైతం ముట్టడించడానికి వెనుకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో పండిత ఉపాధ్యాయులు జావిద్ అలీ, వై. వినాయక, కే.శ్రీనివాస్, బి.ప్రసాద్, ఓ.రాజన్న, కే.రమేష్, సి.రమేష్, లింబన్న, జీ.సురేష్, ఎన్.భూమన్న, కే.గిరీష్, కుమార్, పి.రవీంద్ర, ఆర్.సంబన్న, హిందీ భాషా సమితి జిల్లా అధ్యక్షులు సుకుమార్ పేట్కులే పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ నియోజక వర్గంలో ఆదివారం నిర్వహించే ఎమ్మార్పీఎస్ సభను కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అరెల్లి మల్లేష్ కోరారు. శనివారం స్థానిక కైలాసనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఎంకే ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఉంటుందని తెలిపారు. సమావేశానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ వివిధ మండలాల ఇన్‌ఛార్జీలు బరుకుంట సుభాష్, పాలెపు గణేష్, జిల్లపెల్లి నవీన్, ఉప్పులేటి శ్రీను, అడ్డిగ స్వామి, చిట్టి రవి, సుంకే అనిల్, ఎంఎస్ఎఫ్ నాయకులు పసుల శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన



నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్‌టౌన్ ఎస్సై హరిబాబు మాట్లాడుతూ దేశం మొత్తంలో సైబర్ నేరాలు జరుగుతున్నాయని, కానీ అవగాహనా లోపం కారణంగా ఓటీపీ చెప్పడంతో బ్యాంక్‌లో డబ్బులను మోసగల్లు డ్రా చేస్తున్నారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్, ఫొటో మార్ఫిడి అనేక సంఘటనలు జరుగున్నాయని చూస్తున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో కొత్త కొత్త రాంగ్ కాల్స్ వచ్చిన ఓటీపీలు, ఆధార్ నెంబర్‌లు, ఇతర ఇతర సమాచారాన్ని సేకరించిన మోసం చేస్తున్నారని చేప్పారు. అప్రమత్తంగా ఉండాలని మోసపోయమని ఎదైనా అనుమానం వస్తే 1930 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయలని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తమ తమ గ్రామాల్లో తల్లిదండ్రులు అవగాహన కల్పించాలని సూచించారు. డయల్ 100 గురించి వివరించారు. ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ కోవ విఠల్, కానిస్టేబుల్ కుస్రా భుజంగ రావు, రాజేష్, రవీందర్ పాల్గొన్నారు.

లింగి బీసీ సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-తలమడుగు



మండలంలోని లింగి గ్రామంలో బీసీ సంఘం నూతన గ్రామ కమిటీని ఆ సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా తోట ప్రమోద్, ప్రధాన కార్యదర్శి విఠల్, గౌరవ అధ్యక్షులుగా రాగి రాంకిషన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజు, కోశాధికారిగా అశోక్ సింగ్‌తో పాటు 20 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన కమిటీని సంఘం నాయకులు శాలవాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు తోట ప్రమోద్ మాట్లాడుతూ గ్రామంలో బీసీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సమావేశంలో బీసీ సంఘం నాయకులు మేకల రవికాంత్ యాదవ్, తలమడుగు బీసీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆసం రవీందర్, సంఘం నాయకులు తోట అశోక్, చెవ్వ పోచన్న, తోట వెంకటేష్, నారాయణ, రాగి గంగారం, మోహన్ పాల్గొన్నారు.

పాల్‌టెక్నిక్ వర్క్ షాప్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్‌లోని సంజయ్ గాంధీ ప్రభుత్వ పాల్‌టెక్నిక్ కళాశాలలో తెలంగాణ పాల్‌టెక్నిక్ వర్క్ షాప్ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్స్ యూనియన్ 2023 క్యాలెండర్ ను శనివారం కళాశాలలో ప్రిన్సిపాల్ పి.భరద్వాజ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాల్‌టెక్నిక్ వర్క్ షాప్ యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వర్క్ షాప్ పర్యవేక్షకులు డి. శ్రీనివాస్, సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ టి. సంతోష్, కళాశాల విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.



పొదుపు సంఘాలతో ట్రైనీ కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-తలమడుగు

మండలంలోని ఉండం గ్రామంలో సంతోషిమాత గ్రామ పొదుపు సంఘం సభ్యులతో ట్రైనీ కలెక్టర్ శ్రీజ శనివారం సమీక్ష నిర్వహించారు. పొదుపు సంఘాల జమా, ఖర్చులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ల నిర్వాహణ వసూళ్ల బ్యాంక్ లింకేజ్, స్త్రీనిధి ప్రభుత్వ కార్యక్రమాలు కంటి వెలుగు, నర్సరీ పెంపకం, ఆసరా పెన్షన్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా సాంఘ సభ్యులకు ఆదాయ అభివృధి కార్యక్రమాలపై క్షేత్ర సందర్శన చెయ్యాలని ఏపీఎంకు సూచించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రమకాంత్, ఐకెపి ఏపీఎం రపెల్లి స్వామి, గ్రామ సర్పంచ్ కంది పోచ్చుబాయి నర్సింగ్, గ్రామ సంఘం అధ్యక్షురాలు రజియా, నిర్మల, పంచాయతీ సెక్రటరీ శ్రీలత, సీసీ స్వామి బాపూరావు, రమేష్, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనాల నెంబర్లు కనబడకుండా చేయడం నేరం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

వాహనాల నెంబర్లు కనబడకుండా నంబర్ ప్లేట్లను విరగొట్టడం, రంగులు పూయడం చట్టరీత్య నేరమని ఆదిలాబాద్ టూ టౌన్ సీఐ పురుషోత్తం చారి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ పరిధిలో వాహనాల పెట్రోలింగ్ చేస్తుండగా ఆర్టీఓ కార్యాలయ సమీపంలో బ్లాక్ కలర్ పల్సర్ ద్విచక్ర వాహనంకు చెందిన వ్యక్తి తన వాహన నంబర్ కనబడకుండా ముందరి, వెనుక భాగంలోని నెంబర్ ప్లేట్లకు పూర్తిగా పెయింట్ వేయడంతో పట్టుకోవడం జరిగిందన్నారు. సదరు వ్యక్తిని విచారించగా టీఎస్ 01 ఈపి 6859 నెంబర్ గల వాహనంగా గుర్తించి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. పోలీసుల నుంచి తప్పించుకోవడానికి, నేరం చేసే అవకాశం ఉన్నందున వాహన యజమాని రబ్బానీపై మోటర్ వెహికల్ యాక్ట్ 192 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరు కూడా నంబర్ ప్లేట్లు కనపడకుండా చేస్తే చర్యలు తప్పవన్నారు.

మగ్దూన్ మొయినుద్దీన్‌కు సీపీఐ నాయకుల నివాళి

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

సీపీఐ సీనియర్ నాయకులు మగ్దూన్ మొయినుద్దీన్‌కు ఆ పార్టీ నాయకులు ఘన నివాళ్ల అర్పించారు. శనివారం మగ్దూన్ మొయినుద్దీన్ 115వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ల అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మగ్దూర్ మొయినుద్దీన్ నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప స్వాతంత్ర సమరయోధుడని కొనియాడారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన ఉపాధ్యాయుల హక్కుల కోసం ఎస్టీయూ అనే ఉపాధ్యాయ సంస్థను స్థాపించారని గుర్తు చేశారు. అంతే కాకుండా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో సైతం ఆయన పాల్గొన్నారని వివరించారు. ఆయన అడుగుజాడల్లో పార్టీ శ్రేణులు నడుచుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ముడుపు నళినీరెడ్డి, పార్టీ నాయకులు అరుణ్ కుమార్, కుంటాల రాములు, పోచ్చన్న, అమీనా బేగం, షబానా పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫుడ్ ఫెస్టివల్ మేళా

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ పట్టణంలోని కాకతీయ హై స్కూల్‌లో జరిగిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. దీనికి బీజేపీ రాష్ట్ర నాయకురాలు, జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఫుడ్ ఫెస్టివల్‌ను శనివారం ఆమె ప్రారంభించి, విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల తినుబండారాలు రుచి చూసారు.

శివాలయాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలోని 25వ వార్డు బెస్తవార్‌పేట్‌లో నూతనంగా నిర్మించిన శివాలయాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సహాయ సహకరాలతో రూ.25 లక్షల నిధులతో అత్యంత అద్భుతంగా ఆలయ నిర్మాణం పూర్తి చేయటం జరిగిందన్నారు. నిర్మల్ పట్టణ, నియోజకవర్గ ప్రాంతాల్లో సుమారు 650 పైన నూతన ఆలయాలు నిర్మాణం చేసుకోవటం జరిగిందన్నారు. ఫిబ్రవరి 14,15,16 తేదీల్లో నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అనంతరం జోళినాల గోడ నిర్మాణపు పనులను పరిశీలించారు. చైర్మన్ వెంట స్థానిక కౌన్సిలర్ ఎడిపెల్లి నరేందర్, వార్డు అధ్యక్షులు గుజరాతి దినేష్, తోట సందీప్, సిర్గా గోపాల్, సంతోష్, డి.వెంకన్న ఉన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-అదిలాబాద్ టౌన్

రైతాంగ సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తున్నాయని ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్ ఆరోపించారు. శనివారం పట్టణంలోని మాజీ మంత్రి రామచంద్ర రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకి నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందక రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు సాజిత్ ఖాన్, నాయకులు సంజీవరెడ్డి, దిగంబర్ పాటిల్, వసీం, అంబకంటి అశోక్ ఉన్నారు.

కలెక్టర్‌ను కలిసిన రిమ్స్ డైరెక్టర్

నవతెలంగాణ-అదిలాబాద్ టౌన్

ఆదిలాబాద్ నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ రాజ్‌ను రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్ శనివారం మర్యాదపూర్వంగా కలిసారు. కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్చాని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

అనుదినం జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
3
ఆదివారం 05 ఫిబ్రవరి 2023

ఆప్తమాలిక్ అప్టోమెట్రిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ-ఆసిఫాబాద్



ఆప్తమాలిక్ ఆప్టోమెట్రిస్ట్ అసోసియేషన్ కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఎనగంటి ప్రవీణ్ యాదవ్‌ని జిల్లా కేంద్రంలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయం ఆవరణలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపడంతో పాటు అందరికీ అందుబాటులో ఉండి పనిచేస్తానని అన్నారు. కార్యక్రమంలో వంశీ, నగేష్, సాయి, రవీందర్, గణేష్, రిచిత, రుచిత, మౌనిక, స్నేహ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

రైతుబంధు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కాసిపేట



మండలంలోని కోమటిచేను గ్రామంలో రైతుబంధు సమితి నూతన క్యాలెండర్ ను శనివారం ఆవిష్కరించారు. దీంతో పాటు మల్కేపల్లి, వరిపేట గ్రామ శివార్లలోని యాసంగి వరి, మొక్క జొన్న పంటలు, వేసవి పల్లి పంటలను మండల వ్యవసాయాధికారిని వందన పరిశీలించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి అధ్యక్షులు దుర్గం పోశం, కోమటిచేను సర్పంచ్ రాంటెంకి శ్రీనివాస్, ఏఓ వందన, గ్రామ కోఆర్డినేటర్ వాసుదేవ్, ఏఈవోలు దివ్య, అంజలి పాల్గొన్నారు.

'మేదరుల జీవనోపాధి దెబ్బతీయొద్దు'

నవతెలంగాణ-జన్నారం



మేదరుల జీవనోపాధిపై అటవీశాఖ అధికారులు ఆంక్షలు విధించి వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, పార్టీ మండల కమిటీ సమావేశాన్ని కే.లింగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ, ఈ సందర్భంగా మాట్లాడుతూ బొంగుపై ఆధారపడి వేలాదిమంది మేధరలు చేతివృత్తులు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం చేతి వృత్తిదారుల ఉపాధిని దెబ్బ కొట్టడం కోసం అనేక కుట్రలు చేస్తున్నదన్నరు..ఈ కుట్రలను తిప్పి కొట్టడంలో చేతి వత్తిదారుల ఉపాధిని కాపాడడంలో తెలంగాణలోని బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం చెందుతుందన్నరు. ఈ రెండు ప్రభుత్వాలు మూలంగా ఫారెస్టు శాఖ అధికారులు విచ్చలవిడిగా రెచ్చిపోయి బొంగు తెచ్చుకుంటున్నటువంటి చేతి వృత్తిదారుల పైన దాడులు దౌర్జన్యాలు చేస్తూ అక్రమ కేసులు బనాయించి జైలకు పంపుతున్నారన్నరు. దీంతో చేతి వృత్తి మీద ఆధారపడి జీవిస్తున్న వేలాదిమంది రోడ్డున పడే అవకాశాలు ఉన్నాయన్నారు. బొంగుపై హక్కు కల్పించాలని, చేతివృత్తిదారుల పైన దాడులు దౌర్జన్యాలు నిలిపివేసి పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో జన్నారం, దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల్లో పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) పిలుపునిస్తుందన్నరు. సమావేశంలో మండల కార్యదర్శి కనికరపు అశోక్,నాయకులు కే.బుచ్చన్న, పోతు విజయ శంకర్, కే.లింగన్న, ఓడిపెల్లి అంజయ్య, పర్ల కనకయ్య, అబ్దుల్ల, ప్రమీల, మల్లీశ్వరి, రాజ మొగిలి పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



నవ తెలంగాణ-మంచిర్యాల

ప్రైవేట్ రవాణ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి న్యాయం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారని తెలిపారు. స్వయం ఉపాధి మీద ఆధారపడి పని చేస్తున్న వీరిలో చదువుకున్న యువకులే ఎక్కువ శాతం ఉన్నారని అన్నారు. వీరికి ఎలాంటి సంక్షేమ పథకాలు లేవని, ఇప్పుడు జరుగుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే స్థానికంగా కార్మికులకు జనసంద్రత ఉండే చోట అడ్డాలు ఏర్పాటు చేసి, మౌలిక సౌకర్యాలు కల్పించాలని, పెరిగిన ఫెనాల్టీలు తగ్గించాలని, అర్హులైన కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలని కోరారు. ఎంవీ యాక్ట్ 2019ని సవరించి, స్థానిక రైల్వే గేట్ వద్ద దొరగారిపల్లి ఆటో అడ్డాను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సుదీర్, సతీష్, హరీష్, అరవింద్ పాల్గొన్నారు.

యువత, విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- లక్షెట్టిపేట సివిల్ జడ్జి మహ్మద్ అస్మత్ షరీఫ్

నవతెలంగాణ-జన్నారం



మండలంలో యువత, విద్యార్థులు 70 శాతం మంది గంజాయి పీలుస్తున్నారని, లక్షెట్టిపేట సివిల్ కోర్టు జడ్జి మహ్మద్ అస్మత్ షరీఫ్ అన్నారు. శనివారం మండలంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. మంచి చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. మండలంలో వివిధ గ్రామాల్లో 70 శాతం మందికి పైగా యువత పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ విద్యార్థులే గంజాయికి బానిస అవుతున్నారన్నారు. యువత గంజాయి తాగిన, కలిగి ఉన్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. వందమంది దోషులు తప్పించుకున్న పర్వాలేదు, కానీ ఒక నిర్దోషికి కూడా శిక్ష పడరాదన్నారు. రాజ్యాంగంలో పొందుపరిచిన, చట్టాలను గౌరవించాలన్నారు. కోర్టులో కేసుల విషయంలో ప్రైవేటు లాయర్లకు ఫీజులు కట్టి వాదించుకునే స్తోమత లేక రూ.లక్షలు ఆదాయం ఉన్న పేదలకు ప్రభుత్వం ద్వారా ఒక లాయర్‌ను ఏర్పాటు చేసి, ఉచితంగావాదించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఈ మధ్యకాలంలో జన్నారం పరిసర ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదన్నారు. నడిపే వారికి లైసెన్సులు తప్పక కలిగి ఉండాలన్నారు. జన్నారంలో రియల్ ఎస్టేట్ భూతం జోరుగా కొనసాగుతుంది. ఒకే భూమిని నలుగురికి రిజిస్ట్రేషన్ చేసి, రియాల్టర్లు మోసం చేస్తున్నారన్నారు. రియాల్టర్ల చేతిలో మోసపోవద్దని సూచించారు. ఈ మండలం నుంచి గంజాయి ,భూమి తగాదాలు భూ రిజిస్ట్రేషన్లలో మోసం, అడవి చెట్ల నరికివేత తదితర కేసులే ఎక్కువగా వస్తున్నాయన్నారు. విద్యార్థులు అటవీ టైగర్ జోన్ చట్టాలపై వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిరణ్ కుమార్, ఏజీపీ పద్మ, జనరల్ సెక్రెటరీ ప్రదీప్ కుమార్, సీనియర్ న్యాయవాదులు శ్రీధర్, భూమారెడ్డి, సత్య గౌడ్, తాజుద్దీన్, అశోక్, రహమతుల్లా, ఎంఈఓ విజయ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ పాల్గొన్నారు.

సీఐటీయూ పోరాట ఫలితమే

ఎండీఎం కార్మికులకు వేతనాల పెంపు

నవతెలంగాణ - కాగజ్‌నగర్



సీఐటీయూ చేసిన సుదీర్ఘ పోరాటాల ఫలితంగానే మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంచారని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ముంజం ఆనంద్ కుమార్ అన్నారు. 2022 మార్చి 15న అసెంబ్లీలో మధ్యాహ్నం భోజన కార్మికుల వేతనం రూ.1000లకు అదనంగా మరో రూ.2000 పెంచుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేశారన్నారు. ప్రకటించిన వేతానానికి జీఓ విడుదల చేయకపోవటంతో తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్, కమిషనర్ ఆఫీస్ ముట్టడి లాంటి అనేక పోరాటాలు చేపట్టినట్టు గుర్తు చేశారు. ఎట్టకేలకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ 8 విడుదల చేసిందన్నారు. ఇది తమ పోరాట విజయమని అన్నారు. జీఓ విడుదలైన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఫిబ్రవరి 6, 7, 8 తేదిల్లో విజయోత్సవ సభలు నిర్వహిస్తామని చెప్పారు. ఫిబ్రవరి 12న జిల్లా కేంద్రంలో విజయోత్సవ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాన్ని పెంచడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం రాజీవ్ గాంధీ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు జె.శశికళ, స్రవంతి, యమున, గిరుగుల లక్ష్మి, జయమని, సునీత, నాగరాణి, కుసుమ్, కౌసల్య, పద్మ, అమృత, సంగీత పాల్గొన్నారు.

'మమత' ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేత



నవతెలంగాణ-లక్షెట్టిపేట్

మంచిర్యాల మహిళ తరంగిణి(మమత) ఆధ్వర్యంలో పట్టణంలోని ఆదర్శ డిగ్రీ కళాశాల విద్యార్థులకు శనివారం 4 కుట్టు మిషన్లు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా మాట్లాడుతూ విద్యార్థుల స్వయం ఉపాధి శిక్షణలో భాగంగా 'మమత' ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేయడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో మమత సంస్థ చేస్తున్న సేవలు మరువలేమన్నారు. సంస్థ జాయింట్ సెక్రటరీ సత్యవతి రూ.10 వేలు కాలేజ్ లైబ్రరీ పుస్తకాలకు విరాళంగా అందజేశారు. అనంతరం రెడ్‌క్రాస్ సొసైటీ వైస్‌ప్రెసిడెంట్ అనాధ పిల్లల చదువుల కోసం తమ సంస్థ కృషి చేస్తోందని వివరించారు.

కార్మెల్ స్కూల్‌లో ఎన్యువల్ డే



నవతెలంగాణ-హాజీపూర్

మండలంలోని గుడిపేట్ మౌంట్ కార్మెల్ హై స్కూల్‌లో శనివారం ఎన్యువల్ డే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేసిన నృత్యాలు అలరించాయి. ఉపన్యాసాలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఫాదర్ జోసెఫ్ మనికథక్,13వ బెటాలియన్ కమాండెంట్ ఎంఐ సురేష్‌లు మాట్లాడుతూ గుడిపేట్ లోని కార్మెల్ స్కూల్ మంచి వాతావరణంలో విశాలమైన స్థలంలో వుండడం వలన విద్యార్థులు మంచి విద్యను అభ్యసించవచ్చన్నారు. ఇక్కడ చదువుతో పాటు ఉపాధ్యాయులు మంచి విద్యాబుద్ధులు నేర్పుతున్నారని కొనియాడారు. కార్యక్రమంలో మదర్ జియో ఫిలిప్, ఎస్సై ఉదయ్ కిరణ్, సర్పంచ్ లగిశెట్టి లక్ష్మి, ఎంపీటీసీ ఒడ్డే బాలరాజు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో కంటి వెలుగు పరీక్షలు



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలో శనివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి రవీంద్ర శర్మ మాట్లాడుతూ ఆరోగ్యంపై ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. దీనికోసం ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో కోర్టు సిబ్బంది పరీక్షలు చేయించుకోవాలన్నారు. అనంతరం వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ వెంకటేష్, జూనియర్ సివిల్ జడ్జి ఉమామహేశ్వరి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ బాబు, న్యాయవాదులు తాటిపల్లి సురేష్, దీపక్, ముక్త సురేష్, రజి హైదర్, జగన్ మోహన్ రావు, రవీందర్, జై శ్యామ్, ప్రసాద్, శ్రీనివాస్, రామకృష్ణ, రాజీవ్ రెడ్డి, చరణ్ తేజ్, విద్యాసాగర్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన ఉండాలి



నవతెలంగాణ-నస్పూర్

ప్రతి ఒక్కరూ క్యాన్సర్ పై అవగాహన పెంచుకొని క్యాన్సర్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి.సంజీవరెడ్డి సూచించారు. శనివారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా జీఎం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలని, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్ఓ టూ జీఎం త్యాగరాజు, ఏరియా ఇంజనీర్ రమేష్ బాబు, కార్పొరేట్ ఏరియా ఇంజనీర్ కుమార్, డివై సిఎంఓ డాక్టర్ పి.రమేష్‌బాబు, డీజీఎంలు పి.గోవిందరాజు, పి. అరవింద్ రావు, ఏజెంట్లు గోపాల్ సింగ్, సత్యనారాయణ, సివిల్ ఎస్ఈ రాము, పర్చేజ్ ఎస్ఈ చంద్రశేఖర్, సీనియర్ పీఓ కాంతారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు అదనపు కలెక్టర్ అభినందన



నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లా కలెక్టర్ల బదిలీలలో భాగంగా కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం శనివారం మంచిర్యాల జిల్లా కలెక్టరేట్ భవనంలో గల కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా సాధించే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.

రచర్‌ఘర్‌కు తరలిన ఆదివాసులు



నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని కుర్రేఘడ్ గ్రామంలోని పాహండికుపర్ లింగుస్వామి ఆలయం గురుస్వామి భూదేశవ్ సమక్షంలో ఆదివాసీలు కుపర్‌లింగుస్వామి మూల పవిత్ర ప్రదేశం ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ సరిహద్దు ప్రాంతంలోని రచర్‌ఘర్‌కు తరలివెళ్లారు. అక్కడ ప్రత్యేక పూజలు చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు మడావి వెంకటేశ్, పెంద్రం శంకర్, సిడం గణపరి పాల్గొన్నారు.

పదో తరగతి ఫీజు చెల్లింపుకు చివరి అవకాశం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రానున్న ఏప్రిల్ నెలలో నిర్వహించే పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఫీజు చెల్లించడానికి తత్కాల్ ద్వారా చివరి అవకాశంగా ఈ నెల 15 వరకు అవకాశం ఉన్నట్టు డీఈఓ అశోక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రెగ్యులర్ 10వ తరగతి, ఒకేషనల్ ఓపెన్ పదో తరగతి విద్యార్థులు ఆయా పాఠశాలల్లో రూ. వెయ్యి అపరాధ రుసుముతో ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయాలి

- ప్రజా సంఘాల పోరాట కమిటి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూర్ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూం ఇండ్లను పంపిణీ చేయాలని ప్రజా సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తహసీల్దార్ ప్రమోద్‌కు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాగజ్‌నగర్ మండలంలోని చారిగాం రోడ్డులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను వెంటనే అర్హులకు మంజూరు చేయాలన్నారు. ఇంటి స్థలం ఉన్న వారిమి ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ పట్టణ, మండలంలో ఇల్లు, ఇంటి స్థలం లేని పేదలు అనేక మంది ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పినా కాగజ్‌నగర్‌లో అమలు కావడం లేదన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా నిరుపయోగంగా ఉన్నాయే తప్పా అర్హులకు అందజేయడం లేదని దుయ్యబట్టారు. అర్హులను గుర్తించి డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని, ఇంటి స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ముంజం ఆనంద్ కుమార్, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, ఐద్వా జిల్లా కార్యదర్శి దుర్గం అనిత, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి చాపిలే సాయి, లావణ్య, పోచుబాయి, లచ్చుబాయి, లక్ష్మి పాల్గొన్నారు.

సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి



నవతెలంగాణ-రామకృష్ణాపూర్

సింగరేణిలో వెంటనే గుర్తింపు సంఘం ఎన్నికలను నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అక్బర్‌అలీ అన్నారు. ఆర్‌కే ఓసీపీ గనిలో శనివారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మికులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం, సింగరేణిలో మూడు నెలల్లో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యం కుమ్మక్కై ఎన్నికలు వాయిదా వేస్తూ వస్తుందని మండిపడ్డారు. సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం అనుబంధ సంఘంగా కొనసాగుతున్న టీబీజీకేఎస్ సింగరేణిలో ఎలక్షన్లు పెడితే తప్పకుండా ఓడిపోతుందని గ్రహించిన రాష్ట్ర ప్రభుత్వం కావాలని ఎన్నికలను నిర్వహించడం లేదని తెలిపారు. సింగరేణిలో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 6న హైదరాబాద్ ఆర్ఎల్ఎస్ వద్ద జరిగే ధర్నాని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బ్రాంచి ఉపాధ్యక్షులు ఇప్పకాయల లింగయ్య, ఆర్‌కే ఓసీపీ ఫిట్ సెక్రటరీ ఏ.అంజనేయులు పాల్గొన్నారు.

కోల్ ఇండియా స్థాయి హాకీ పోటీలకు ఎన్నిక

నవతెలంగాణ-నస్పూర్

శ్రీరాంపూర్ ఏరియా నుంచి కోల్ ఇండియా స్థాయి హాకీ పోటీలకు తోట సురేష్ (ఈపీ ఆపరేటర్ ఎస్ఆర్పీ ఓసి), సదయ్య(సెక్యూరిటీ గార్డ్), శ్రీకాంత్(ఏంవి డ్రైవర్ ఆర్కే-7) ఎన్నికైనట్లు తెలిసి శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవరెడ్డి వారిని అభినందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు వివిధ క్రీడాంశాలలో తమ ప్రతిభను కనపరిచి కోల్ ఇండియా స్థాయిలో కూడా సింగరేణి పేరు ప్రతిష్టలను పెంపొందించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అలాగే శ్రీరాంపూర్ ఏరియా నుంచి కోల్ ఇండియా హాకీ పోటీలకు ఎన్నిక కబడిన తోట సురేష్ వారి గత అనుభవంతో కోల్ ఇండియా హాకీ పోటీలలో మొదటి బహుమతి సాధించాలని కోరారు.

క్షేత్ర పర్యటనలతో మరింత పరిజ్ఞానం

- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం



నవతెలంగాణ - కాగజ్‌నగర్ రూరల్

విద్యార్థులకు క్షేత పర్యటనలతో మరింత పరిజ్ఞానం పెంరుగుతుందని కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినరసింహం తెలిపారు. కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల సైన్స్ విద్యార్థులు మండలంలోని కోసిని చెరువును శనివారం సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ డి.లక్ష్మినరసింహం మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలతో విద్యార్థులకు ప్రత్యక్షంగా విషయాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకులు వి.దేవేందర్ నీటిలో పెరిగే వివిధ రకాల శైవలాల గురించి విద్యార్థులకు వివరించారు. శైవలాల ఆర్థిక ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. నీటి పరిసర ప్రాంతాల్లో పెరిగే టెరిడోఫైటా మొక్కల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల శైవలాలను విద్యార్థులు సేకరించి కళాశాలలోని మైక్రోస్కోప్ ద్వారా పరిశీలించారు. ఈ క్షేత్ర పర్యటనలో అధ్యాపకులు వెంకటేశం, యాకుబ్, శారద, కృష్ణవేణి పాల్గొన్నారు.

మెటీరియల్ బిల్లులు అందించాలి

నవతెలంగాణ-కాసిపేట

మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులకు సంబంధించిన మెటీరియల్ బిల్లులు ఫిబ్రవరి 8వ తేదిలోపు అందించాలని ఎంపీడీఓ ఎంఎ అలీం సూచించారు. గ్రామ పంచాయతీలోని నర్సరీలు, ఐకేపీలకు సంబంధించి మెటీరియల్ బిల్లులు అందించాలని సర్పంచ్‌లు, కార్యదర్శులకు సూచించారు. బిల్లులు ఇవ్వకుంటే పేమెంట్ చేయడం వీలు కాదన్నారు. వెంటనే బిల్లులను సాంకేతిక సహాయకులకు అందించాలన్నారు.

ఆస్తిపన్ను చెల్లించి అభివృద్ధికి సహకరించాలి

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణికి సంబంధించిన ఆస్తి పన్ను చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ అన్నారు. సింగరేణిలో ఆస్తి పన్ను రూ.50 లక్షల నుండి మూడు కోట్ల71 లక్షలకు పెరగడంతో సింగరేణి సిబ్బందితో కలిసి మున్సిపల్ సిబ్బంది శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను పెరిగిన విషయంపై సింగరేణిలో కొలతలు పరిశీలించడానికి జాయింట్ సర్వే చేస్తున్నామని తెలిపారు. ఆస్తి పన్ను విషయంలో ఆలస్యం చేయకుండా తొందరగా చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ సతీష్, బిల్ కలెక్టర్లు, సింగరేణి సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చి కుక్క స్వైరవిహారం : 20 మందికి గాయాలు

నవతెలంగాణ-కాగజ్‌నగర్



కాగజ్‌నగర్‌లో శనివారం పిచ్చి కుక్క స్వైరవిహారం చేసింది. ఒకే కుక్క 20 మందిని గాయపర్చింది. స్థానిక పెట్రోల్‌పంపు, టీచర్స్ కాలనీ, రిక్షా కాలనీ, బస్టాండ్ ఏరియాలో ఈ కుక్క యథేచ్ఛగా సంచరిస్తూ రోడ్డుపై వెళ్లే వారిపై దాడి చేస్తూ గాయపర్చింది. ఈ దాడిలో 20 మంది వరకు గాయపడ్డారు. వీరంతా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స తీసుకున్నారు. పీహెచ్‌సీలో కుక్క కాటు నివారణకు వ్యాక్సిన్ అందుబాటులో లేకపోవడంతో సమీపంలోని భట్టుపెల్లి పీహెచ్‌సీ నుండి వ్యాక్సిన్ తీసుకొచ్చి చికిత్సలు అందించారు.

గ్రామాలన్నీ పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-నిర్మల్

గ్రామాలన్నీ పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండాలని, వంద శాతం పన్ను వసూలు చేయాలని కలెక్టర్ వరుణ్‌రెడ్డి అన్నారు. శనివారం గ్రామీణాభివృద్ధి పనులపై కలెక్టర్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో గ్రామ అభివృద్ధి పనులు, పన్ను వసూలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడాప్రాంగణాలు, నర్సరీలు, సెగ్రిగేషన్ షెడ్స్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి గ్రామం పరిశుభ్రతతో పచ్చదనంగా ఉండాలన్నారు. పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రత పాటించాలన్నారు. పల్లెలన్నీ పచ్చదనంతో కనిపించాలని, సెగ్రిగేషన్ షెడ్‌ల ద్వారా తడి పొడి చెత్తను వేరుచేసి తడి చెత్తతో ఎరువులు తయారు చేయాలన్నారు. దానితో ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో సోలార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో రోడ్లపై చెత్త, దుమ్ము, ప్లాస్టిక్ వ్యర్థాలు కనిపిస్తే ఉపేక్షించేదిలేదన్నారు. ప్రతిరోజూ రెండు మండలాలు సందర్శించడం జరుగుతుందని, అన్ని వివరాలతో సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. పన్ను వసూళ్లలో దస్తూరాబాద్, కడెం, మామడ మండలాలు వెనుకబడి ఉన్నాయని, త్వరగా లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈఓ సుధీర్, డీపీఓ శ్రీలత, ఎంపీడీవోలు, ఎంపీపీలు, ఏపీఓలు, అధికారులు పాల్గొన్నారు.

డా.వేణుగోపాలకృష్ణకు ఘన సన్మానం



నవతెలంగాణ-నిర్మల్

జిల్లా ఆసుపత్రిలో ఆర్ఎంఓగా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ వేణుగోపాలకృష్ణకు ఉత్తమ వైద్యాధికారిగా పురస్కారం వచ్చిన సందర్భంగా నిర్మల్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడారు. డా.వేణుగోపాలకృష్ణ అందిస్తున్న ఉత్తమ సేవలు, సామాజిక కార్యక్రమలు ఉన్నతంగా ఉన్నాయని కొనియాడారు. పోస్టుమార్టం, మెడికో లీగల్ కేసులకు రాష్ట్ర, జిల్లా స్థాయిఓల గుర్తింపు రావడం, ఎన్నో జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి ఉత్తమ పురస్కారాలు అందుకున్నారని తెలిపారు. మెడికల్ క్యాంపులు, రక్తదాన శిబిరాలలో ఉత్సాహంగా పాల్గొని తమ సేవలందించారని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ రామ నరసింహారెడ్డి, గంగాధర్, ముకేశ్, సురేష్, గంగాధర్, శేఖర్, సుదర్శన్, వెంకటేష్, నరేష్, నాందేవ్ పాల్గొన్నారు.

మద్దతు ధర కోసం రేపటి జిల్లా బంద్ విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పత్తి పంటకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్‌తో ఈ నెల 6న నిర్వహించ తలపెట్టిన జిల్లా బంద్ విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కోరారు. జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో వివిధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంట దిగుబడి లేకపోవడంతో రైతులు ఇప్పటికే ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వాలు పట్టింపులేని తనంతో వ్యవహరించడంతో గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలవాల్సిన సమయం వచ్చిందన్నారు. ప్రభుత్వం స్పందించి క్వింటాల్ ధర రూ.12వేలు నిర్ణయించకుంటే బంద్‌తో ఆపకుండా భవిష్యత్తు కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు. మండలాల వారీగా బంద్ విజయవంతం చేయడానికి రైతులు పెద్ద ఎత్తున కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుర్నులే మెంగాజి, సెండే వాసు, బొట్టుపల్లి ప్రశాంత్, గడ్డల ప్రణయ్, దత్తు, వెంకట్, సాయిచరణ్ పాల్గొన్నారు.

నేటి నుండి టీపీవీఎస్ రాష్ట్ర రెండో మహాసభలు

- ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం ఎదుట బహిరంగ సభ
- హాజరుకానున్న మాజీ ఎంపీ మిడియం బాబురావు, ఎమ్మెల్యే జోగు రామన్న
- జిల్లాల నుంచి తరలిరానున్న విద్యార్థులు, ప్రతినిధులు

నవతెలంగాణ- ఆదిలాబాద్‌టౌన్



ఆదివాసీ విద్యార్థుల సంక్షేమం..వారికి సౌకర్యాలు కల్పించాలని చేపడుతున్న ఉద్యమాల్లో కీలకపాత్ర పోషిస్తున్న తెలంగాణ ఆదివాసీ విద్యార్థి సంఘం(టీపీవీఎస్) రాష్ట్ర రెండో మహాసభలకు సమయం ఆసన్నమైంది. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ విశ్రాంతి భవనం ఎదుట మధ్యాహ్నం ఒంటి గంటకు బహిరంగ సభ నిర్వహించనున్నారు. మహాసభలకు మాజీ ఎంపీ, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మిడియం బాబురావు, ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. వీరితో పాటు టీఏజీఎస్ రాష్ట్ర కార్యదర్శి తొడసం భీంరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవికుమార్ అతిథులుగా సభలో పాల్గొననున్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే రాష్ట్ర మహాసభలకు సంబంధించి ఏర్పాట్లను ఆ సంఘం ప్రతినిధులు పూర్తి చేశారు.

రెండు రోజులు మహాసభలు

టీపీవీఎస్ రాష్ట్ర మహాసభలను రెండు రోజుల పాటు నిర్వహించాలని ఆ సంఘం ప్రతినిధులు నిర్ణయించారు. తొలి రోజున ఆర్‌అండ్‌బీ విశ్రాంతి భవనం ఎదుట బహిరంగ సభ నిర్వహించడం, రెండో రోజు సోమవారం స్థానిక జనార్దన్‌రెడ్డి గార్డెన్‌లో ప్రతినిధుల సభను నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. ఈ సభలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల నుంచి సుమారు 4వేల మంది విద్యార్థులు తరలిరానున్నట్లు సంఘం నాయకులు చెబుతున్నారు. వీరితో పాటు 450మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. వీరికి భోజన, వసతి తదితర సౌకర్యాలను సంఘం నాయకులు ఏర్పాట్లు చేశారు. ఇదిలా ఉండగా ఈ సంఘం తొలి రాష్ట్ర మహాసభ కూడా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోనే నిర్వహించగా.. తాజాగా రెండో రాష్ట్ర మహాసభ కూడా ఇక్కడే నిర్వహిస్తున్నారు.

లిఫ్ట్ ద్వారా సాగు నీరందించాలి

- మండల సర్వసభ్య సమావేశంలో కాంగ్రెస్ సభ్యుల ఆందోళన



నవతెలంగాణ-దండేపల్లి

కడెం ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పంటలకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ ఎంపిటిసిలు, సర్పంచులు డిమాండ్ చేశారు. శనివారం ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గూడెం ఎత్తిపోతల పథకం పైపులు చీటికిమాటికి పగిలిపోవడం, లీకేజీలు కావడంతో పంటలకు సాగునీరు అందక ఎండుతున్నాయన్నారు. యాసంగి పంటలు పూర్తయ్యే వరకు కడెం ప్రాజెక్టు నుంచి ఆయకట్టు పంటలకు నీరు అందించాలని కాంగ్రెస్ ఎంపిటిసి, సర్పంచులు ముత్యాల శ్రీనివాస్, కమలాకర్, కొంగల నవీన్, తోట మోహన్, కంది హేమలత, గోపతి పుష్పలత, చంద్రకళ నీటిపారుద శాఖ ఏఈఈ ప్రసంగాన్ని అడ్డుకొని పోడియం ముందు బైటాయించారు. కడెం నీటినిపై స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు లేచేది లేదని భీష్మించుకు కూర్చున్నారు. వరి పొలాలకు సాగునీరు అందక ఎండుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అనంతరం సభ్యులంతా కలిసి ఎంపీపీ, ఎంపిడివో, నీటిపారుదల శాఖ ఏఈఈకి వినతిపత్రాన్ని అందజేశారు. వింతవ్యాధులతో పశువులు మృతి చెందుతున్నాయని, వాటికి వైద్య చికిత్సలు అందించాలని ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, సర్పంచ్ చంద్రకళ పశువైద్యాధికారి ధన్‌రాజ్ దృష్టికి తీసుకొచ్చారు. అంగన్వాడీ కేంద్రాలకు పక్క భవనాలు లేని చోట్ల భవనాలు నిర్మించే విధంగా నిధులు మంజూరు చేయాలని, సెంటర్‌లలో కోడిగుడ్లు నిల్వ చేయడానికి పరికరాలు ఏర్పాటు చేయాలని ఎంపీటిసిలు నవీన్, మోహన్ సిడిపివో రేష్మను కోరారు. ఇటీవల దండేపల్లి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి క్విజ్ పోటీల కార్యక్రమానికి కేవలం అధికార పార్టీ నాయకులను పిలిచి స్థానిక సర్పంచ్, ఎంపిటిసిలను పిలవకుండా ప్రోటోకాల్ పాటించలేదని ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్ ఎంఈవో రవీందర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు నెలలకొక్కసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి కొందరు మండల స్థాయి అధికారులు రావడం లేదని, వారిపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోవడం లేదని సభ్యులు మండిపడ్డారు. అధికారులురాని సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారని ఎంపిడివోపై సభ్యులు మండిపడ్డారు. ఈ సమావేశంలో ఎంపీడివో వేముల మల్లేష్, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు గ్రాట్యుటీ, కనీస వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్.త్రివేణి

నవతెలంగాణ-కాగజ్‌నగర్



అంగన్‌వాడీలకు గ్రాట్యుటీతో పాటు కనీస వేతనాలు చెల్లించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్ త్రివేణి డిమాండ్ చేశారు. శనివారం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు ముందు ధర్నా చేపట్టారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన ఈ ధర్నా సాయంత్రం ఐదు గంటల వరకు కొనసాగింది. అనంతరం సీడీపీఓ సురేఖారెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా త్రివేణి మాట్లాడుతూ 40 ఏళ్లకు పైగా బడుగు, బలహీనవర్గాలకు చెందిన మహిళలే పేద ప్రజలకు సేవలందిస్తున్నారని, వారికి కనీస వేతనం, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత లాంటి చట్టబద్ధ సౌకర్యాలేవీ లభించడం లేదని అన్నారు. తమిళనాడు, పాండిచ్చేరి రాష్ట్రాలలో అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించారని తెలిపారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో అంగన్‌వాడీలకు హెల్త్ కార్డులు ఇచ్చారని, పశ్చిమబెంగాల్, కేరళ రాష్ట్రాలలో రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షన్, పండుగ బోనస్ తదితర సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించని పక్షంలో మార్చి 1, 2, 3 తేదీల్లో మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్త సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, జిల్లా నాయకులు కృష్ణమాచారి వెలిశాల, ప్రాజెక్టు కార్యదర్శి వై అరుణ, ఎ మల్లేశ్వరి, సునీత, సరస్వతి, అమృత, సుమిత్ర, విజయ, జయమండల్, సవిత, జ్యోతి పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని బాల రక్ష భవన్‌లో బాల్య వివాహాల నిర్మూలనకు సంబంధించి జిల్లా బాలల సంరక్షణ విభాగం చైల్డ్ లైన్ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. ప్రస్తుతం వివాహాల ముహూర్తాల సమయం ఉన్నందువల్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గ్రామ, మండల, తాలూకా స్థాయిలో బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 పైన పూర్తిస్థాయిలో రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్, ఐసిడిఎస్ సిబ్బంది భాగస్వామ్యంతో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 ప్రజలకు తెలిసే విధంగా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలో బాల్యవివాహాలు జరిపించినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, ఎవరైన బాల్య వివాహాలు జరిపిస్తున్నట్లు తెలిస్తే చైల్డ్ లైన్ నెంబర్ 1098 సమాచారం తెలపాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

ఆవు, దూడలకు టీకాలు వేయించాలి

నవతెలంగాణ - కౌటాల

జిల్లాలోని రైతులు ఆవు, దూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు తప్పకుండా వేయించాలని జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి సురేష్ అన్నారు. శనివారం మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో బ్రూసెల్లోసిస్ టీకాలు వేయించడం వల్ల ఆవు, దూడల్లో వచ్చే గర్భ సంబంధిత వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. మూడు నెలలు పైబడిన వాటికి ఈ టీకాలు వేయించాలని తెలిపారు. రైతులు ఆవులకు మేలు జాతి, మొర్ర, ఒంగోలు జాతి కృత్రిమ గర్భధారణ చేయాలని, దీనివల్ల పశుసంపద పెరుగుతుందన్నారు. కృత్రిమ గర్భధారణపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో వ్యాక్సినేషన్ ప్రక్రియను అమలు పరిచి పలు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రీకాంత్, సర్పంచ్ జీజాబాయి, ఉప సర్పంచ్ కల్పన, సిబ్బంది రాజన్న, ప్రకాష్, సందీప్, భిక్షపతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

6 నుండి ప్రీ ఫైనల్ పరీక్షలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో 6 నుండి ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని కళాశాల యాజమాన్యాలను జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇంటర్మీడియేట్ బోర్డు ప్రకటించిన అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 6 నుండి 13 వ తేదీల్లో అన్ని జూనియర్ కళాశాలల్లోని ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రీ-ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థులకు ముందస్తుగా టైంటేబుల్ ప్రకటించి పరీక్షలకు సన్నద్ధం చేయాలని అన్నారు. విద్యార్థుల్లో పఠనం, లేఖన సామర్థ్యాలను పెంచడానికి అంతర్గత పరీక్షలు ఉపయోగపడుతాయని అన్నారు. ఈ పరీక్షల మార్కుల నమోదును జిల్లా స్థాయిలో క్రోడీకరించడం జరుగుతుందని, విద్యార్థులు ప్రీ-ఫైనల్ పరీక్షల్లో మంచి ప్రతిభను కనబర్చాలని సూచించారు.

ఆపదలో అండగా కేసీఆర్

నవతెలంగాణ - కౌటాల

ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటారని ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అన్నారు. శనివారం మండల కేంద్ర గ్రామ పంచాయతీలో ముత్తంపేట గ్రామానికి చెందిన మీనాకు రూ.26వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా ఉంటారన్నారు. అనారోగ్యంతో ఉన్నవారికి సాయం చేసి ఆదుకునే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో ముత్తంపేట సర్పంచ్ ఆదె శ్రీనివాస్, కౌటాల ఉప సర్పంచ్ పసునూరి తిరుపతి, మొగడ్‌దగడ్ ఎంపీటీసీ బొమ్మకంటి మనీష్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తాళ్లపెల్లి రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ విద్యార్థి మండలాధ్యక్షుడు గోపాల్ పాల్గొన్నారు.

గుండాయిపేట్‌లో క్యాన్సర్ నివారణ దినోత్సవం

నవతెలంగాణ - కౌటాల

మండలంలోని గుండాయిపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమంలో గుండాయిపేట్ సబ్‌సెంటర్ వైద్యురాలు ప్రవళిక పాల్గొని క్యాన్సర్ నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్యాన్సర్ వ్యాధికి దారితీసే వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. వివిధ రకాల క్యాన్సర్‌ల గురించి వివరించారు. వ్యాధి రాకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటే అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు రాకేష్, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 556/2022

Between:
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
R.Sharadha & Others ...OPPONENTS.

To,
1. Rapally Sharadha, D/o Narsaiah, Age: 45, Oce: Conductor, TSRTC, R/o H.No. 3- 52, ACC, Sairam Nagar, ACC, Mancherial. 504 209.
2. Bolakala Laxmi Kantha, W/o Jayapaul, Age: 43, Occ: Conductor, TSRTC, R/o H.No. 1-19, Gouthami Nagar, Behind Ravindra Hospital Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 1,32,110/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place: Mancherial.
Date: 31-01-2023.
M/s Sri Ramadithya Chit fund Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 544/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
G.Sampath & Others ... OPPONENTS.

To,
2. Merugu Ramesh, S/o Narayana, Age: 39, Occ: General Mazdoor, SCCL, R/o H.No. 11-3-203, Santosh Nagar, 8-incline Colony, Godavarikhani.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 7,00,250/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 543/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.
VERSUS
...DISPUTANT.
A.Sravan Kumar & Others ...OPPONENTS.

To,
1. Atiketi Sravan Kumar, S/o Posham, Age: 32, Occ: Business, R/o H.No. 23-41-1, Near Lions Club, 100Ft Road, Chunnambatti wada, Mancherial.
4 Paga Srikanth, S/o Ankul, Age: 32, Occ: General Mazdoor, SCCL, R/oH.No. vill: Ramakrishnapur, Mdl. Mandamarri, Dt. Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 6,87,013/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 489/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
G.Shanthi Priya & Others ...OPPONENTS.

To,
1. Gariga Shanthi Priya, D/o Ganesh, Occ: Business, Mani Wedding Events, Block No. 1, Flat No. 14, Asian Towers, Hi-Tech city, Mancherial.
2. Gajula Poshamallu, S/o Balaiah, Age: 52, Occ: Linemen, SCCL, R/o H.No. 11-114/1, Srinivasa Nagar, Mandamarri, Dt. Mancherial.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 2,34,275/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 546/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
M.Chander & Others ...OPPONENTS.

To,
5.Chinthakuntla Srinivas Reddy, S/o Mallareddy, Occ: EP Operator, SCCL, R/o H.No. 17-22, Sri Laxmi Nagar, CCC Naspur, Dt. Mancherial. 504302
7. Pelthepu Venkatesh, S/o Rajaiah, Age: 32, Occ: Badli worker, SCCL, R/o H.No. 21-210, Mazeed wada, Mancherial. 504 208.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 23,16,556/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 545/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
K.Sridevi & Others ...OPPONENTS.

To,
3. Kaniganti Mallesh, S/o Venkaiah, Age: 55, Occ: Electrician, SCCL, R/o H.No. 22- 252, Nagarjuna Colony, CCC Naspur. Dt. Mancherial. 504 302.
5 Swayambhatla Srikanth, S/o Seetaram, Age: 42, Occ: Engineer, Realpage India Pvt. Ltd., R/o H.No. 17-39, Brahmana wada, Chennur.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 15,35,250/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 537/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
I.Prashanth & Others ...OPPONENTS.

To,
1. Idha Prashanth, S/o Shankaraiah, Occ: Business, R/o H.No. 1-51/1, Bejjala, Mdl. Jaipur, Dt.Mancherial.
2. Thogari Shiva Kumar, S/o Lingaiah, Occ: General Mazdoor, SCCL, R/o Q.No. MD-20/G, Ganga Nagar, Godavarikhani, Dt. Peddapalli.
3. Baddam Prudhviraj, S/o Narayana, Occ: Tyndal, SCCL, R/o Q.No. N-19, Millinium Quarters, Godavarikhani, Dt. Peddapalli.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 1,99,620/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 541/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ...DISPUTANT.
VERSUS
R.Srinivas & Others ...OPPONENTS.

To,
1. Racharla Srinivas, S/o Mallaiah, Age: 40, Occ: Watch man, BC Boys Hostel, Wankidi, R/o H.No. 16/11-1, Mahalaxmi Street, Luxettipet, Dt. Mancherial. 504 215.
2. Prathipati Chetan Raju, S/o Venkat Rao, Age: 34, Occ: General Mazdoor, SCCL, R/o H.No. 29-94/2, Naspur Colony, Near SCCL Dispensary, Naspur, Dt. Mancherial. 504 302.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 1,80,474/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT ADILABAD
Dispute No. 542/2022

Between:
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial. ... DISPUTANT.
VERSUS
K.Anil & Others ...OPPONENTS.

To,
1. Kavvampelli Anil, S/o Mysaiah, Age: 34, Occ: Business, R/o H.No. 7-14/1, SC Colony, Elgaid, Mdl. Elgaid, Dt. Peddapalli.
2. Chetty Srinivasa Rao, S/o Appaiah, Age: 49, Occ: Trammer, SCCL, R/o Q.No. D-1388, Jawahar Nagar, Godavarikhani, Dt. Peddapalli.
4 Kompalli Lingaiah, S/o Ellaiah, Age: 54, Occ: Trammer, SCCL, R/o H.No. 9-2- 157, Vittal Nagar, Godavarikhani, Dt. Peddapalli.

NOTICE

WHEREAS the Disputant M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., company, in the above Dispute has instituted the above dispute for recovery of money of Rs. 4,67,250/- and the same is posted for your appearance in the above said court on 25-02-2023 by 10.30 a.m. If you failed to attend the said court on the said date, the matter will be heard and decided exparte.

// By Order of the Deputy Registrar of Chits, Adilabad//
Place:Mancherial.
Date: 31-01-2023.
M/s Mancherial Amartya Chit Funds Pvt. Ltd., Mancherial.